క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


పథకాల లబ్ధిని వివరిస్తున్న చైర్‌పర్సన్ విజయ

సోంపేట: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్‌పిరియా విజయ అన్నారు. బారువ-1,2 సచివాలయాల పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఉపసర్పంచ్ పెద్దింటి రాజేశ్వరరావు, ఎంపీటీసీలు మద్ది సునీత, తామాడ పద్మావతి, పార్టీ నాయకులు అమర లోకనాథం, మేరుగు తిరుపతిరెడ్డి, కర్రి సత్యం, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చాకిపల్లి విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులు

టెక్కలి: చిత్తూరు జిల్లాలో ఈ నెల 20 నుంచి 22 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడాలకు ఖోఖో విభాగంలో టెక్కలి మండలం చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాన చరణ్, బొంగు లహరి ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం.అనురాధ, పీడీ బి.నారాయణరావు గురువారం తెలిపారు. వీరిని గురువారం అభినందించారు.

సేవలు సద్వినియోగం చేసుకోండి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాపాక చిన్నారావు

పలాస: గొర్రెలు మేకలు పెంపకందారులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గొర్రెలు మేకలు పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ రాపాక చిన్నారావు అన్నారు. మాకన్నపల్లిలో పశుసంవర్థక శాఖ ఏడీ సీహెచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ 'పశు విజ్ఞాన బడి' కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. సర్పంచ్ సైని దేశయ్య, పాడి సంఘం రైతులు దుర్యోధన, తాతారావు, పురుషోత్తం, శ్యామ్, విశ్వనాధం, ధర్మారావు, బీమారావు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు పాటించాలి


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీజీఎం రామచంద్రన్


టెక్కలి: విద్యుత్‌ను పొదుపుగా వాడాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం రామచంద్రన్ సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా 'అవినీతి రహిత ఇండియా' అనే అంశంపై గురువారం టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్, జూనియర్ ఇంజినీర్ కె.రఘుపతిరావు, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఓడీ కె.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లలిత త్రిపుర సుందరిగా అమ్మవారు



టెక్కలి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టెక్కలి భవానీనగర్‌లోని శివ దుర్గ మరకత లింగేశ్వర ఆలయంలో అమ్మవారు గురువారం లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు వాకాడ శ్రీధర్‌రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో చేసిన అమ్మవారి అలంకరణ తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

జగనన్న పాలనలోనే అభివృద్ధి


బుక్‌లెట్లు అందిస్తున్న నాయకులు

టెక్కలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని టెక్కలి మండలం పాతనౌపడ సర్పంచ్ దల్లి సంధ్యారాణి, పెద్దరోకళ్లపల్లి సర్పంచ్ రామపాత్రుని అనూషారెడ్డి అన్నారు. టెక్కలి మండలం సింగుమహంతిపేట, జెండాపేట, రామనగరం గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పలరెడ్డి, నాయకులు మోహన్, డి.లోకేశ్వర్‌రెడ్డి, జె.యోగేశ్వర్‌రెడ్డి, ఆర్.మురళీరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, ఎ.రాహుల్, బి.శ్రీను, జి.భాను, పి.సుధాకర్, లెనిన్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరం

- కొత్తమ్మతల్లి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు
- ఘటాలతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు


ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆలయ కమిటీకి రూ.లక్ష విరాళం అందజేస్తున్న డాక్టర్ దానేటి శ్రీధర్


ఆలయ సన్నిధిలో భక్తజనం

కోటబొమ్మాళి: కోర్కెలు తీర్చే కల్పవల్లి కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. చివరి రోజైన గురువారం లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ఘటాల పండగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది మహిళలు కలశాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ముర్రాటలు సమర్పించారు. స్థానికులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు, ఒడిశా నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు కిటకిటలాడాయి. విద్యుద్దీపాలంకరణలు, వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్,మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకట రమణారావు, పాల వసంతరెడ్డి, ఎంపీపీలు రోణంకి ఉమమల్లేశ్వరరావు, నడుపూరు శ్రీరామమూర్తి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మాధవి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, ఈఓ వి.రాధాకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.


ఆకట్టుకున్న వాయిద్య ప్రదర్శన


విధి నిర్వహణలో సిబ్బంది


బందోబస్తును పర్యవేక్షిస్తున్న పోలీసులు


వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


పూజలందుకుంటున్న కొత్తమ్మ తల్లి

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య


విద్యాశాఖ సమీక్షలో మాట్లాడుతున్న ఎంఈఓ అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్యాశాఖపై ఎంఈఓ కురమాన అప్పారావు మాట్లాడుతుండగా, టీడీపీ ఎంపీటీసీ సభ్యురాలు దక్కత ఏకాంబరీదేవి అడ్డుతగులుతూ ఉన్నత పాఠశాలల్లో సీబీఎస్ వంటి ఇంగ్లిష్ మాధ్యమం వలన చాలా మంది విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారని చెప్పారు. దీనిపై స్పందించిన ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాదరావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేద పిల్లలకు సరైన మౌలిక వసతులు లేకపోవడంతో విద్యకు దూరమయ్యారని, వైఎస్సార్ సీపీ హయాంలో పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత తమకే దక్కుతుందన్నారు. స్వయం ఉపాధి పొందేందుకు మహిళా సంఘాల సభ్యులకు రూ.40వేలు వరకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఏపీఎం సనపల ప్రసాదరావు తెలిపారు. ఇచ్ఛాపురం మండలానికి సుడా ద్వారా 272 ఇళ్లు మంజూరయ్యాయని హౌసింగ్ జేఈ దిలీప్ అన్నారు. పీపీఆర్‌ఆర్‌పీ-2 కింద బాలకృష్ణాపురం, బలరాంపురం గ్రామాలకు సుమారు రూ.కోటిన్నరతో తారురోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయని పీఆర్ జెఈ బడే ధనుంజయరావు అన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సీఎస్‌డీటీ కె.సంతోష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

గౌతు, అచ్చెన్నల పాపమే ఆయకట్టు రైతులకు శాపం


మాట్లాడుతున్న సర్పంచ్‌లు

వజ్రపుకొత్తూరు: టెక్కలి, నరసన్నపేటల్లో అడ్డగోలు అక్రమ లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్మాణం చేపట్టి పలాస వంశధార ఆయకట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందకుండా చేసిన పాపం టీడీపీ నేతలు గౌతు శివాజీ, అచ్చెన్నాయుడులదేనని సైనూరు సర్పంచ్ అట్టాడ గోవిందరావు అన్నారు. గురువారం పొల్లాడలో ఆయకట్టు రైతులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014–19 మధ్య అక్రమ లిఫ్ట్ ఇరిగేషన్‌లు కడుతుంటే అప్పటి పలాస ఎమ్మెల్యే శివాజీ ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు ఆయన కుమార్తె శిరీష కలెక్టర్‌ను కలిసి సాగునీరు ఇవ్వాలంటూ రైతుల పక్షాన మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. అచ్చెన్నాయుడు సుమారు 25వేల ఎకరాలు అదనపు ఆయకట్టును సృష్టించి ఎల్‌ఐలు నిర్మించి పలాస, వజ్రపుకొత్తూరు మండలాల రైతులకు సాగునీరు అందకుండా చేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని, సాగునీరు అందించి తీరుతామని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో నీరు అందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. సమావేశంలో పాతటెక్కలి సర్పంచ్ తుంగాన సుశీల, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాసరి దాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లి జోగారావు, కొత్తపేట సర్పంచ్ అంబటి శ్రీను, దేవునల్తాడ సర్పంచ్ టి.వరదరాజు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేడు కవిటిలో వైఎస్సార్ సీపీ సమావేశం

కవిటి: స్థానిక కల్యాణి ఫంక్షన్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' సమావేశం వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అధ్యక్షతన జరుగుతుందని మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కవిటి: శిలగాంకు చెందిన బల్లెడ ఆనంద్‌బాబు ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం పరామర్శించారు. ఆనంద్‌బాబు బావమరిది, కవిటి వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ పూడి ప్రసాద్‌లకు మృతుని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కాశీబుగ్గ: కేటీ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జీడిపిక్క బొమ్మ, అన్నపూర్ణ ఆశ్రమం, ఉదయపురం, ఫిష్‌మార్కెట్, రెడ్డికవీధి, ఉల్లాసపేట తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని లైన్ ఇన్‌స్పెక్టర్ గార రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు.

సీహెచ్‌సీలో ఇద్దరు వైద్యుల నియామకం

ఇచ్ఛాపురం: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి (సీహెచ్‌సీ)లో ఇద్దరు వైద్యులను జిల్లా వైద్యాధికారులు నియమించినట్లు వైద్యాధికారి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నపిల్లల వైద్యులు(ఎండీ పిడియాట్రిక్స్) టి.శిల్ప, జనరల్ సర్జన్‌గా బమ్మిడి గౌతమిని నియమించినట్లు పేర్కొన్నారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీపీఓగా అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా నువ్వుల అప్పలరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఈయన పదోన్నతిలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌ను కలిశారు.

పార్టీయే పరమావధిగా పనిచేయాలి


హంసరాళిలో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

మందస/వజ్రపుకొత్తూరు: వైఎస్సార్ సీపీ కేడర్ పార్టీయే పరమావధిగా పని చేయాలని రాష్ట్ర పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం హంసరాళి, వజ్రపుకొత్తూరు మండలం పాతటెక్కలిలలో గురువారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఏపీ నీడ్ జగన్, జగనే కావాలి-జగనే రావాలి అనే అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రతీ బూత్ పరిధిలో అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్లు, గృహ సారథులు, శక్తి కన్వీనర్లు, కార్యకర్తలకు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, ఎంపీపీలు డొక్కరి దానయ్య, ఉప్పరపల్లి నీలవేణి, వైస్ ఎంపీపీలు వంక రాజు, సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, తమ్మినేని శ్రావణ, పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, పి.గురయ్య నాయుడు, సర్పంచ్‌లు, బురద జగదీష్, తుంగాన సుశీల తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దామని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పిలుపునిచ్చారు. కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం మండలస్థాయిలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' సన్నాహక సమావేశంలో ఆమె ప్రసంగించారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి తేడాను పార్టీ ప్రతినిధులు, కన్వీనర్లు, గృహసారథులు వివరించి చెప్పాలని సూచించారు. పార్టీ క్యాడర్ బాధ్యతగా వ్యవహరించి, సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం ప్రొజెక్టర్ సాయంతో దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో సీడాప్ కార్పొరేషన్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


నందిగాం: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం


కవిటి: శిలగాంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ పద్మ,తదితరులు

నందిగాం: వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని పలువురు రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు అన్నారు. గురువారం నందిగాం సచివాలయం వద్ద జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కుటుంబ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంబోడి విష్ణు, పంచాయతీ కార్యదర్శి లత, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి కవిటి ఎంపీపీ కడియాల పద్మ, పలువురు మహిళా సంఘాల సభ్యులు, జగనన్న చేదోడు లబ్ధిదారులు గురువారం శిలగాంలో క్షీరాభిషేకం చేశారు. వరుసగా నాలుగో ఏడాది రజకులు, టైలర్లు, నాయీబ్రాహ్మణులకు రూ.10,000 అందించడం శుభపరిణామమని ఎంపీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల విజేత కొత్తపల్లి


బహుమతులు అందిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: దేవి నవరాత్రుల సందర్భంగా డోకులపాడులో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మందస మండలం కొత్తపల్లి విద్యార్థులు విజేతగా నిలిచారు. ద్వితీయ స్థానంలో లొద్దబద్ర, తృతీయ స్థానంలో కాశీబుగ్గ విద్యార్థులు నిలిచారు. సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు వై.పాపారావు చేతుల మీదగా విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొయిరి ఢిల్లీరావు, మాజీ ఎంపీటీసీ పోలయ్య, మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జిగా రౌతు

మందస: హరిపురం గ్రామానికి చెందిన రౌతు చిరంజీవరావు ఓబీసీ మోర్చా జోనల్(విశాఖ, విజయనగరం , శ్రీకాకుళం) ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈమేరకు బీజేజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపిశ్రీనివాస్ నుంచి ఉత్తర్వులు వెలువరించారు.

ఆదర్శంగా ఆరోగ్య సురక్ష


కవిటిబల్లిపుట్టుగలో చిన్నారికి అన్నప్రాశన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


కోటబొమ్మాళి: నీలంపేట సచివాలయంలో అధికారులు, వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ బొడ్డేపల్లి మీనాక్షి


సంతబొమ్మాళి: అర్‌హెచ్‌పురంలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి


మందస: రాంపురంలో జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య


వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు డి.మధుకేశ్వరరావు, నాయకుడు బి.మోహన్‌రావు


సోంపేట-2 సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సీడాప్ చైర్మన్ సాడిశ్యాంప్రసాద్ రెడ్డి


టెక్కలి: గూడేంలో పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, డాక్టర్ హైందవి


నందిగాం: పెద్దతామరాపల్లిలో వైద్యసేవలను పరిశీలిస్తున్న పేరాడ తిలక్


కంచిలి: కొల్లూరులో వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి


పలాస: టెక్కలిపట్నంలో ముగింపు శిబిరంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు


కాశీబుగ్గ: తాళ్లబద్రలో వైద్య శిబిరంలో పాల్గొన్న చైర్మన్ గిరిబాబు, కౌన్సిలర్ మాధవరావు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు. గురువారం పలు పంచాయతీల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది హాజరై ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్